మహిళలు బాగుంటే ఆ ఇల్లు సస్యశ్యామలం: బొత్స

విశాలాంధ్ర-గరివిడి: మహిళలు బాగుంటే ఆ ఇల్లు సస్యశ్యామలంగా ఉంటుందని భారతదేశం లో స్త్రీ కి ఒక ప్రత్యేక గొప్పతనం ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ అన్నారు. గరివిడి మండలం గరివిడి వాలీబాలు కోర్ట్ ప్రాంగణంలో లో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా నాలుగవ విడత సంబరాల్లో భాగంగా ముఖ్య అతిథిగా మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు అయనతో పాటుగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లనా చంద్రశేఖర్ మరియు విజయనగరం జిల్లా పరిషత్ చేర్మెన్ మరియు డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు ధీరా ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్ పాల్గొన్నారు. అనంతరం ఇ సమావేశం ఉద్దేశించి బొత్స మాట్లాడుతూ... ముందుగా నేను ఒకే ఒక్క మాట మీతో పంచుకుంటున్న మీకు ఈ ఐదేళ్లలో జగన్ పరిపాలనలో మంచి జరిగితేనే ఓటు వేయండి లేదంటే వెయ్యవద్దు అని బహిరంగంగా మంత్రి బొత్స వారితో ఆ మాట పంచుకున్నారు. నామినేటెడ్ పదవులలో నూటికి యాభై శాతం మహిళ లకే ఇచ్చారన్నారు. మేము గడప గడప కార్యక్రమంలో మీ ఇళ్లకు వచ్చే సమయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై మంచి స్పందన వచ్చింది అని మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మీనోట వినటం చాలా సంతోషంగా అనిపించింది అని ఆయన అన్నారు. మండలం లో మహిళ సంఘాలు 1159సభ్యులు సంఖ్య : 13086, ఆసరా మొత్తం రూ. 7,92,00,743 వచ్చిందని అన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ..రాబోయే కాలంలో పేద వారికి న్యాయం జరిగి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి రావాలి. మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండటం మనం అదృష్టంగా భావించాలని అయన అన్నారు.బెల్లనా చెంద్రశేఖర్ మాట్లాడుతూ.మన రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడుస్తుంది అని ఆయన వివరించారు. ఆనాడు ఆయన పాదయాత్ర చేసేటప్పుడు ఏదైతే మాట ఇచ్చాడో మాట నిలబెట్టుకున్న వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి పని చేశారు అని. ఎక్కడ అవాంఛనీయ సంఘటన గాని అవినీతి గాని జరగకుండా నేరుగా ఏ సంక్షేమ పథకం అయిన ప్రజలకు అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేశారని ఆయన తెలియపరిచారు.ఇ కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి. జడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు . మాజీ ఏఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొనిషి కృష్ణం నాయుడు . వైస్ ఎంపీపీ గుడివాడ వెంకట శ్రీరాముల నాయుడు. సొసైటీ ప్రెసిడెంట్లు లెంక శ్రీరాములు. ఎర్ల అప్పారావు ఎలకల అప్పలనాయుడు. మండల జెసిఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్. సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మిమ్స్ యాజమాన్యంపై టివి రమణ ఆరోపణలు అవాస్తవం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మిమ్స్ యాజ మాన్యంపై యూనియన్ నాయకులు టివి రమణ చేసిన ఆరోపణలు అవాస్తమని యాజమాన్య ప్రతినిధులు ఖండించారు. శనివారం ఒక ప్రకటలో తెలియజేశారు. మిమ్స్ యాజమాన్యం క్రమం తప్పక ప్రతి ఏడాది వీడిఎతో ఇంక్రిమెంట్లు చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. మిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ తో యాజమాన్యం సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపి ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నట్లు చెప్పారు. కరోనా కాలంలో యూనియన్ నాయకులు టివి రమణ ఉద్యోగులను తప్పుతోవ పట్టించి కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించి సమ్మెకి దిగారని ఫలితంగా ఉద్యోగాలు కోల్పొయారని ఫలితంగా టివి రమణను యూనియన్ నుంచి బహిష్కరించినట్లు చెప్పారు. తరువాత ఉద్యోగులే యాజమాన్యంతో చర్చించి సమస్యలను పరిష్కరించు కున్నారని చెప్పారు. ప్రస్తుతం టివి రమణ కక్షసాధింపు ధోరణితో కొంతమంది ఉద్యోగులను తప్పుతోవ పట్టించి సమ్మెకు పురిగొల్పారని దుయ్యబట్టారు. టివి రమణ చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ మిమ్స్లో ఆరోగ్యసేవలు, ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం కలిగిస్తున్నారని చెప్పారు. ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెపై ఉపేక్షించేది లేదని క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగులు తప్పుడు మాట్లు వినకుండా విధులకు హాజరుకావాలని కోరారు.

పలు పాఠశాలను సందర్శించిన ఎంఈఓ లు

విశాలాంధ్ర-వంగర : మండలంలోని ప్రాథమిక పాఠశాలలైన మగ్గురు, ఓని అగ్రహారం ఎంఈఓ పి ప్రవీణ్ కుమార్ సందర్శించగా, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మడ్డువలస జడ్.పి.హెచ్.ఎస్ వంగర స్కూల్స్ను ఎంఈఓ వై దుర్గారావు సందర్శించి మౌలిక వసతులు పరిశీలించారు. అలానే వంగర హైస్కూల్ లో 10వ తరగతి పరీక్ష సంబంధించిన మౌలిక వసతులకోసం పరిశీలించారు. ఈ సందర్భనలో భాగంగా ఎంఈఓ పి. ప్రవీణ్ కుమార్ విద్యార్థుల విద్యాప్రమాణాలు తెలుసుకోవడం కోసం సరళ పదాలు, ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలు, పేరాగ్రాఫ్ వంటివి నేరుగా పిల్లలని అడిగితెలుసుకున్నారు, తరగతికి తగ్గ విద్యా ప్రమాణాలు తెలుసుకుని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపించలని అయన ఉపాధ్యాయులకు సూచించారు. ఎంపీపీస్ మగ్గురు పాఠశాలలో విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టులో భేష్ అని అన్నారు.

జాబ్మేళాలో 42 మంది ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : స్థానిక బిసి కాలనీ ప్రభుత్వ ఐటిఐలో జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు నిరుద్యోగులనుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 83 మంది నిరుద్యోగ యువత ఈ మేళాకు హాజరయ్యారు. హెచ్డిఎఫ్సి లైఫ్లో బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్-06, ఫైనాన్షియల్ కల్సల్టెంట్-50, ఇంటెల్ సర్వ్లో ఫీల్డ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్, ఆఫీసు వర్క్-25 ఉద్యోగాల భర్తీ కోసం ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ప్రాథమిక పరీక్షల అనంతరం వీరిలో 42 మందిని తదుపరి పరీక్షలకు ఎంపిక చేశారు. ఈ మేళాను జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ టివి గిరి, ఆయా కంపెనీల హెచ్ఆర్లు సాగర్, రామ్కుమార్, యంగ్ ప్రొఫెషన్ ఎం.యశ్వంత్ బాబు, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

టీడీపీతోనే బీసిలకు గుర్తింపు

తాండ్రంగిలో జయహో బిసి సదస్సులో మాజీ ఎమ్మెల్యే నాయుడు



విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో బిసిలకు తగిన గుర్తింపు, గౌరవం వచ్చిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ వలనే వచ్చిందని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే, నియోజ కవర్గ ఇన్చార్జి డా.కె.ఎ.నాయుడు అన్నారు. మండలం లోని తాండ్రంగి గ్రామంలో శనివారం జయహోబిసి సదస్సు కార్యక్రమాన్ని స్థానిక నాయకుడు బండారు జగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే డా. కె.ఎ.నాయుడు మాట్లాడుతూ వెనుకబడిన కులాలకు తగిన రాజకీయ చైతన్యంను నాడు ఎన్టిఆర్, నేడు చంద్రబాబునాయుడు కలిగిస్తున్నారన్నారు.నేడు ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసిలకు తగిన గౌరవం ఇవ్వడంలేదని, రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో మనబిసిలసత్తాను చూపించి ఈరాక్షసపాలనను అంత మొందించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శిలు దనియాలపైడిరాజు, వర్రిరమణ, సీనియర్ నేతలు కొత్తలి సూర్యారావు, ముకుంద శ్రీను, బిసి నేత అప్పారావు,రొంగలి అప్పలనాయుడు, సన్యాసిరావు మాష్టారు,కె.భాస్కరరావు, మహిళా నేత బండారు సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీవన విధానానికి అంగవైకల్యం అడ్డుకారాదు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జీవన విధానానికి అంగవైకల్యం అడ్డుకారాదని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ మేరకు శనివారం ముగ్గురు దివ్యాంగులకు 3 ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. రెండు బ్యాటరీ ట్రైసైకిళ్లు కాగ, ఒకటి సాధారణ ట్రైసైకిను అందజేశారు. 2వ డివిజన్ కు చెందిన పిన్నెల్లి సత్తిబాబు,3వ డివిజన్ కు చెందిన గంగా ధనమ్మ, 18వ డివిజన్ కు చెందిన శిమిడి పెంటంనాయుడు లకు ట్రై సైకిలను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు బండారు ఆనందరావు, మీసాల రమాదేవి మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి గాని మనసుకు కాదని గ్రహించాలన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత రోజుల్లో అంగవైకల్యం ఉన్నా సరే ఎన్నో విజయాలను నమోదు చేసుకున్న వైనాలు స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దివ్యాంగులకు అన్ని విధాల ఆదుకుంటున్నారన్నారు. ప్రత్యేకమైన నిధులను మంజూరు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు లభిస్తున్నాయంటే అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లంక వరలక్ష్మి, దేశెట్టి మోహనరావు, పిల్లా రామకృష్ణ, వేముల శివప్రసాద్, మెండా రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

విశాలాంధ్ర-వెంకమురిదాం: మండలంలో అధికార పార్టీ నాయకులు భూ దందాలు గ్రామాల్లోకి కూడా పాకింది. ప్రభుత్వం స్థలం గాని చెరువు గాని కనిపించిందంటే చాలు నేతలు గెద్దల్లా అక్కడ వాలిపోవటం పరిపాటిగా మారింది. ఇక్కడ యధేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్నా... రెవెన్యూ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే విమర్శలు కోకొల్లలు. మండలంలో ఊట్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 188(గ్రామ కంఠం) సర్వేనెంబర్ 176 (సోషల్ వెల్ఫేర్) లో ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలాన్ని ప్రభుత్వం గతంలో ప్రాథమిక పాఠశాల అవసరం కోసం కేటాయించింది. గ్రామానికి చెందిన ఓ నాయకుడు ఆ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టడానికి సిద్ధం చేశాడు. ఈ విషయాన్ని స్థానిక రెవిన్యూ అధికారులకు ఊటపల్లి గ్రామానికి చెందిన రెడ్డి పైడిపు నాయుడు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని ఆయన ఆరోపించారు. దీంతో ఆ ఆసామి ప్రభుత్వ స్థలాన్ని సొంత ఇంటి నిర్మాణానికి ఇష్టారాజ్యాంగా ఉపయోగించు కుంటున్నాడు. అందువల్ల ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమించిన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్థలం ఆక్రమణపై ఆంధ్రప్రభ ఆర్ఐ వద్ద ప్రస్తావించగా స్థానికుల సమాచారం మేరకు గ్రామ రెవెన్యూ అధికారిని గ్రామ సర్వేయర్ ను పరి శీలించమని, ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారికి నోటీసులు జారీచే యాలని ఆదేశాలిచ్చామని ఆర్ఐ గౌరినాయుడు వివరణ ఇచ్చారు.

తహశీల్దార్ హత్యను ఖండించిన రెవెన్యూ ఉద్యోగులు

కలెక్టరేట్ వద్ద నిరసన

విశాలాంధ్ర-విజయనగరం: బొండపల్లి తాశిల్దార్ శనపల రమణయ్య హత్యను రెవెన్యూ ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నం రూరల్ తాశిల్దార్గా పనిచేసిన రమణయ్య, ఎన్నికల బదిలీల్లో భాగంగా శుక్రవారమే జిల్లాలో బొండపల్లి మండల తాశిల్దార్గా బాధ్యతలు స్వీకరించారు. విధులు ముగించుకొని ఇంటికి వెళ్లిన ఆయన కొమ్మాదిలో హతమయ్యారు. ఈ హత్యకు వ్యతిరేకంగా కలెక్టరేట్ పోర్టికోవద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగులపై దాడులను అరికట్టాలని, వారు స్వేచ్ఛగా పనిచేసేందుకు తగిన వాతావరణాన్ని కల్పించాలని, ఈ హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భద్రతకోసం తగిన చట్టాలను రూపొందించాలని కోరారు. ముందుగా రమణయ్య మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్డి అనిత, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.సూర్య, ఇతర నాయకులు, డివిజన్ నాయకులు, కలెక్టరేట్ యూనిట్ నాయకులు, సర్వేశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

10న లక్కవరపుకోటకు నారా లోకేష్ రాక

సభా స్థలం పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోళ్ళ



విశాలాంధ్ర-వేపాడ/లక్కవరపుకోట : ఈ నెల 10న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నేత నారా లోకేష్ లక్కవరపుకోట మండలంలో గల సోంపురం కూడలిలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. ఈ మేరకు శనివారం సభాస్థల ప్రాంగణంను ఆమెతోపాటు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ పాల్గొని పరిశీలించారు.ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈసభను నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ మండల అధ్యక్షులు కార్యదర్శిలు ప్రముఖులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్ కోట మండలం మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమర్తి,మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వర రావు, వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, పార్టీ నాయకులు గొర్రిపోటు రాము, గుంటపల్లి దేముడు నాయుడు,మళ్లా రామకృష్ణ రంది మహేష్ పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో లవరాజు

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని డెంకాడ సచివాలయాన్ని శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో లవ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచి, పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలంతో కలిసి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి ప్రభుత్వ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది హాజరుపట్టిక, గ్రామ ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

తాసిల్దార్ రమణయ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

హంతకులను కఠినంగా శిక్షించాలి



విశాలాంధ్ర-బొబ్బిలి: విశాఖపట్నంలో హత్యకు గురైన బొండపల్లి తహసీల్దార్ రమణయ్య మృతికి సంతాప సూచకంగా తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఐదు నిమిషాలు మౌనం పాటించి ప్రత్యేక శ్రద్ధాంజలి ఘటించారు. హత్యకు గురైన తాసిల్దార్ రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులకు ప్రత్యేక భద్రత కల్పించాలని కోరారు.

నాలుగో విడత వైయస్సార్ ఆసరాలో డిప్యూటీ సీఎం పీడక రాజన్న దొర

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో జడ్పీహెచ్ స్కూల్ ఆవరణంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకాన్ని ఘనంగా విజయవంతంగా డిప్యూటీ సీఎం గిరిజన శాఖ మంత్రి పిడిక రాజన్న దొర చేతుల మీదగా వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు 21 పంచాయతీ నుంచి సుమారు 6000 మంది హాజరయ్యారు మక్కువ మండలంలో 898 స్వయం సహాయక సంఘాలు 10313 మంది సభ్యులు3.88.00.000 నాలుగు విడత ఆసరా నేరుగా డ్వాక్రా అక్కచెల్లెళ్ల ఖాతాలో వేయడం జరుగుతుంది మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలు ఇదొక భాగంగా పెద్దపేట అడుగు ముందుకు వేసి మీ అందరికీ భరోసా కల్పించారు జగనన్న వచ్చే ఎలక్షన్లో అందరూ ఆశీర్వదించి జగనన్నకు ఓటేయాలని ఓటేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం పీడికి రాజన్న దొర అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసిమామిడి శ్రీనివాసరావు వైసిపి మండల అధ్యక్షులు రంగు నాయుడు ఎంపీడీవో దేవకుమార్ ఎంపీపీ మర్రిపారమ్మ పంచాయతీల ఎంపిటిసిలు వైసీపీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఎస్టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు జారీపై తహశిల్దార్ కి ఫిర్యాదు

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని మొండెం ఖల్ తదితర ప్రాంతాల్లో నకిలీ ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు పై ట్రైబల్ రైట్స్ ఫోరం శనివారం తహాశిల్దార్ ఆర్ రమేష్ కుమార్ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బా లోవరాజు జిల్లాఅధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణ మాట్లాడుతూ నకిలీ ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు ఆపమని కోరామన్నారు. కురుపం మండలం లోని మొండెంఖల్లు గ్రామంలో ఆ గ్రామానికి సంబంధం లేనటువంటి కొంతమంది వ్యక్తులు ఎస్టీ మన్యం దొర కుల ధ్రువీకరణ పత్రం మంజూరుచేయమని సచివాలయం ద్వారా మీకు రెవెన్యూ సిబ్బంది కి దరఖాస్తు చేశారని వాళ్ళకి గ్రామానికి ఎటువంటి సంబంధం లేదని.అలాగే వాళ్ళు బీసీ కులానికి చెందినవారు అని తహాశిల్దార్ కు తెలపటం జరిగిందన్నారు వారికి ఎస్టి ధ్రువీకరణ పత్రం మంజూరు చేయవద్దని కోరినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామ స్థాయిలో సమగ్ర విచారణ చేసి ఇవ్వాలని కోరుచున్నాం.ఇదే విషయమై గతంలో డిఎల్ఐసి వారు విజయనగరం వీరు ఎస్టి కాదని నిర్ధారణ చేసి ఉన్నారు.

పదోన్నతి పొందినవారికి సత్కారాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పంచాయ తీరాజ్ శాఖలో టైపిస్టులుగా పనిచేసి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతిపైవెల్లిన వల్లూరు శ్రీనివాసరావు, వివి సత్యనారా యణలను జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజీ, డిఈఈ రత్న కుమార్లు,కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు ఐటీడిఏ సీనియర్ సహాయకులుగా,సత్యనారాయణ విజయనగరం పంచాయతీ రాజ్ శాఖ సీనియర్ సహాయకుడిగా వెళ్ళారు.వారిసేవలను ఇంజనీరింగు అధికారులు, సిబ్బంది కొనియాడారు .ఈకార్యక్రమంలో గంగాధర్,తవిటిరాజు, పద్మకళ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుడ్ సమరిటన్, గోల్డెన్ హవర్లపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: రహదారి భద్రతా మాసోత్సవాలు 2024 భాగంగా రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ విజయవాడ ఆదేశాల మేరకు శనివారం జిల్లా రవాణా శాఖాధికారి సి.మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో రవాణాశాఖ, పోలీస్ శాఖ, రెవిన్యూ, మెడికల్, ఎపిఎస్ ఆర్టీసీ అధికారుల సహకారంతో పార్వతీపురంలోని పోలీస్స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్, ఎంఆర్ఓ ఆఫీస్, ఎపిఎస్ ఆర్టీసీ డిపో, జన కూడలి ప్రదేశాలలో గుడ్ సమరిటన్ పై పోస్టర్లను అతికించి గుడ్ సమరిటన్, గోల్డెన్ హవర్లపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను దగ్గర వుండే హాస్పిటల్ లకు తరలించి ప్రాణాలు కాపాడే గుడ్ సమరిటన్ లను ప్రభుత్వ పరంగా ఇచ్చే ప్రోత్సాహకాల (రూ.5 వేలు) పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఇంధన శకట తనిఖీ దారులు (ఎఎంవిఐలు) జి. సత్యనారాయణ, ఎన్. రమేష్ కుమార్, జిల్లా ఆసుపత్రి సుపరెంటెండెంట్ డా. బి. వాగ్దేవి, మెడికల్ ఆఫీసర్ పి. నారాయణరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) సుధాకర్, పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ పివివిఎస్ఎన్ కృష్ణారావు, పార్వతీపురం రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ దినకర్, రవాణా శాఖ, పోలీస్, మెడికల్ మరియు ఎపిఎస్ ఆర్టీసీ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్ ను హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: విశాఖ జిల్లా తహశీల్దార్ రమణయ్య హత్యను నిరసిస్తూ రెవిన్యూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్డిసి జి కేశవ నాయుడు, ఇంచార్గి ఏఒ చంద్రమౌళి, రెవెన్యూ సిబ్బంది అంతా పాల్గొని నిరసనన తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలి

అఖిల భారత విద్యా హక్కుల వేదిక డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం: జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని శనివారం అఖిలభారత విద్యా హక్కుల వేదిక (ఎఐఎఫ్ఆర్టిఈ) ఆధ్వర్యం లో ఢిల్లీలో గల జంతర్ మంతర్ వద్ద ధర్నాకు తనతో పాటు ఎపిటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ధనుంజయ నాయుడు, బలిజిపేట మండల కార్యవర్గ సభ్యురాలు మజ్జి శారదాదేవి తదితరులు హాజరు కావడం జరిగిందని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనుంజయరావు తెలిపారు. అఖిల భారత విద్యా హక్కుల వేదిక (ఎఐఎఫ్ఆర్టిఈ) ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్ ను (ఎన్.సి.ఎఫ్ 2023) కూడా రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా పారా వాలంటీర్, ఎంటిఎస్ టీచర్లు, పార్ట్ టైం టీచర్ల వ్యవస్థను రద్దుచేసి వారిని రెగ్యులర్ చేసి తదుపరి రెగ్యులర్ ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలన్న తదితర డిమాండ్లతో అఖిల భారత స్థాయిలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ధర్నాకు అఖిలభారత స్థాయిలో దేశంలో 100కు పైగా సంఘాలలో గల కార్యకర్తలంతా హాజరై విజయవంతం చేశారని తెలిపారు. వారందరికీ పేరుపేరునా ఉద్యమాభి వందనాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

సచివాలయంలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట : ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-సీతానగరం: సచివాల యంలలో రైతు భరోసా కేంద్రం, సచివాలయం, వెల్ నెస్ సెంటర్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు. శనివారం మండలంలోని పనుకుపేట గ్రామంలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంను ఎమ్మెల్యే జోగారావు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. గత నాలుగున్నరఏళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు పోల ఈశ్వరనారాయణ, పరిపాలన అధికారి ప్రసాద్, ఏఓ అవినాశ్, సర్పంచ్ బంకురు పద్మావతి శ్రీహరినాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ శ్రీకాంత్, ఏపీ ఎన్జీవో సంఘంనేత విక్టర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, సెక్రెటరీలు ఎస్ సంతోష్కుమార్, పిల్లి మురళి, విఏఏ ఆర్ జగదీష్,కాసాపేట సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు,వివిధ గ్రామాల ప్రజాప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిగండిలో టూరిజం అభివృద్ధికి చర్యలు

పర్యాటక అధికారి నడిమింటి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పర్యాటక అభివృద్ధిలో భాగంగా కుమ్మరిగండి గ్రామాన్ని గిరిగ్రామంగా తీర్చిదిద్దుటకు అవకాశాలు పరిశీలిస్తున్నట్లు పర్యాటక అధికారి నడిమింటి నారాయణ రావు తెలిపారు. గిరి గ్రామంగా తీర్చిదిద్దుటకు అవకాశాలు పరిశీలనకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గీతాంజలితో కలసి కుమ్మరిగండి గ్రామాన్ని శనివారం పర్యటించారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధి వేగవంతం చేయాలని ఇందులో భాగంగా ఎత్తయిన గిరి శిఖర గ్రామంగా ఒక గ్రామాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని ఆయన చెప్పారు. ఈ మేరకు కుమ్మరిగండి గ్రామం అన్ని విధాలా అనుకూలంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ గ్రామాన్ని పరిశీలించిన అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్, మరియు సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధి కారికి అందజేస్తామని ఆయన అన్నారు. గిరి గ్రామంగా ఏర్పాటుకు గ్రామస్తుల అభిప్రాయాన్ని సేకరించడం జరిగిందని, అందుకు తగిన విధంగా ప్రణాళికలు తయారు చేస్తామని ఆయన తెలిపారు. మంచి వ్యూ పాయింట్ లు, చుట్టూ అందమైన ప్రకృతి రమణీయతలతో పర్యాటక అభివృద్ధికి ఎంతో అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల చదువు, ఆహార పంపిణీ తదితర అంశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ...

పలు గ్రామాల్లో టీడీపీ ఇంచార్జి విజయ్చంద్ర పర్యటన

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని గాదెలవలస, జానుమల్లువలస, దయానిది పురం, బొమ్మికపాడు, పూనుబుచ్చెంపేట, సీతానగరం గ్రామాలను టీడీపి నియోజ కవర్గ ఇంచార్జి బోనెల విజయ్ కేంద్ర శనివారం సందర్శించారు. పలువురిని కలిసి రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గెలుపుకు కృషిచేయాలని కోరారు. గాదెలవలసలో ఇటీవల టీడీపీలో చేరిన బోగి గౌరీశంక రరావు ఇంటివద్ద, పూను బుచ్చెంపేటలో సర్పంచ్ తెంటు రామారావులు గ్రామస్తులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఆయాగ్రామాలలో ప్రజలను కలసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.సీతానగరంలో చెలికాని వెంకట గోపాలకృష్ణను కలసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.కోటసీతారాంపురం గ్రామంలో మాజీ సర్పంచ్ రామక్రిష్ణ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన బాబు భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని మినీ మ్యాని ఫెస్టో గూర్చి వివరించారు.ఈకార్యక్రమంలో మండల,గ్రామటీడీపీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలవేళ డిఎస్సీ పేరిట నిరుద్యోగ యువతకు మోసం



విశాలాంధ్ర-పార్వతీపురం: ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం డి. ఎస్సీ ప్రకటన చేయడం నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర తెలిపారు.శనివారం తన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇది మెగా డీఎస్సీ కాదని, ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసంచేసే డిఎస్సీ అన్నారు. 60వేలమంది నిరుద్యోగులు ఉంటే కేవలం 6వేల మందికి డీఎస్సి ప్రకటన చేయడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు యువత పనిచేయాలని, టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దఎత్తున ఉద్యోగ నియామకాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు.

రోగ నిర్ధారణ పరీక్షలు పక్కగా నిర్వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా।। జగన్నాథరావు

విశాలాంధ్ర-బెలగాం : రోగ నిర్ధారణ పరీక్షలు పక్కగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో శనివారం ల్యాబ్ టెక్నీషియన్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలకు, ఆసుపత్రులకు ప్రతీరోజూ పలు ఆరోగ్య సమస్యలతో వస్తుంటారని వారికి తగు చికిత్స అందజేయుటకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఖచ్చితంగా జరపాలని సూచించారు. ముఖ్యంగా రక్త, మూత్ర, కఫం పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన కిట్లు, రియేజంట్స్, ల్యాబ్ పరికరాలు, మైక్రోస్కోప్ ఆసుపత్రుల్లో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ల్యాబ్ పరీక్షల నివేదికల వివరాలను సంబంధిత వైద్యులకు వెంటనే తెలియజేయాలని, ముఖ్యంగా జ్వరాలు గుర్తిస్తే వెంటనే మందులు అందజేసి క్షేత్ర స్థాయి సిబ్బందికి తెలియజేయాలన్నారు. వారు ఆ పరిధిలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జెఎఎస్ లో చేపట్టిన నిర్ధారణ పరీక్షల నివేదికల్లో కొత్తగా ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తిస్తే వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు సమావేశంలో మాట్లాడుతూ జ్వర నిర్ధారణ కొరకు ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో, క్షేత్ర స్థాయిలో సేకరించిన రక్త పూతల స్లైడ్స్ కు సకాలంలో మైక్రోస్కోప్ లో ఫలితాల నిర్ధారణ జరిపి పాజిటివ్ గా గుర్తించిన వివరాలు డిఎంఓ కార్యాలయానికి తెలియజేసి నిర్దేశించిన రికార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వేలో సేకరించిన రక్తపూతల స్లైడ్స్ కు నిర్ధారణ పరీక్షలు పూర్తి చేసి ఫలితాల నివేదికలను తెలియజేయాలన్నారు. ఎం4, ఎంఎఫ్7, ఎంఎఫ్9 రిజిష్టర్లను పూర్తి వివరాలతో పక్కాగా ఉంచాలన్నారు. మలేరియా పాజిటివ్ వివరాలు ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేసి అవే వివరాలు వెంటనే డిఎంఓ కార్యాలయానికి తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ, జిల్లా కన్సల్టెంట్ రామచంద్ర, సిబ్బంది నాగేంద్ర, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

180 సార్లు రక్త దానం చేసిన వ్యక్తికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గరివిడి : నిరంతర రక్త దాత, మాజీ వాయు సైనికులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త బొడ్డేపల్లి రామకృష్ణారావు ను సామాజిక కార్యక్రమాలకు, జాతీయ స్థాయిలో హెరాల్ బ్లడ్ 180 సార్లు రక్త దానం చేసినందుకు, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ ను శుక్రవారం సాయంత్రం గరివిడి లో లయన్స్ క్లబ్ వారి కార్యక్రమం లో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్స్ ప్రెసిడెంట్ లయన్ జాన్ మూరే గారిచే సత్కరించారు. కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు విజయ కుమార్ రాజు, జి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సత్కారం పొందినందుకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు, రెడ్ క్రాస్ చైర్మన్ కె. ఆర్. డి. ప్రసాద్ మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మిత్రులు హర్షం తెలియజేసారు.

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

విశాఖ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ డా. ఊహా మహంతి

విశాలాంధ్ర-బెలగాం: దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులం దరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తుందని విశాఖపట్నం రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ డా. ఊహా మహంతి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ తమ నాయకులను ఎన్నుకోవడానికి తమ దేశం ఎలా నడుస్తుందో చెప్పడానికి ఓటింగ్ ఒక ముఖ్యమైన మార్గమని, ఇది ప్రజాస్వామ్య సమాజంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్య భావనను సృష్టించడానికి సహాయపడుతుందన్నారు. సర్వ స్వతంత్ర, లౌకిక, సామ్యవాద, సర్వ స్వతంత్ర దేశం అయినా అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశమని, ప్రజాస్వామిక భారతదేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు ఒక వజ్రాయుధం అని అలాంటి ఓటుకి ఎంత పవర్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని తెలిపారు. సామాన్యుల ఓట్లు మాత్రమే స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయిలలో ఎవరు అధికారాన్ని చేపట్టాలో నిర్ణయిస్తాయని, తద్వారా దేశం విధానాలు, దిశను నిర్దేశిస్తాయని కాబట్టి ఓటింగ్కి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. కాలానుగుణంగా జనాభా అవసరాలు, ఆకాంక్షలు మారుతున్నందున, దేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ మరింత ప్రాముఖ్యతగా మారింది కానీ ఇప్పుడున్న అవినీతి, కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోందని, నేను ఒక్కణ్ని ఓటు వెయ్యకపోతే ఏమవుతుంది.... ఏంకాదులే అని చాలా మంది భావిస్తు న్నారన్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే సముద్రం కదా ! అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుందని, అందుకే యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేలా, దేశ నిర్మాణంలో భాగస్వామ్య మయ్యేలా ఎంకరేజ్ చేయాలన్నారు. ఐదేళ్లకోసారి ఒక్కగంట కేటాయిస్తే చాలు తమ తలరాతలు మార్చే ప్రతినిధిని ఎన్ను కోవచ్చన్న వాస్తవాన్ని గుర్తు చేయాలని, ఓటేసి నప్పుడే ప్రజా ప్రతినిధిని ప్రభుత్వాన్ని నిగ్గదీసి, నిలదీసే హక్కు ఉంటుందని తెలియజేయాలని, ఒకవేళ బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఎవరూ నచ్చకపోతే 'నోటా' బటన్ నొక్కినా ఓటు హక్కు వినియోగించుకున్నట్లేనని చెప్పాలన్నారు. ఓటింగ్ అంటే మీకోసం, దేశప్రగతి కోసం, మీరునిలబడటం. అలాంటప్పుడు మీరే ఓటు వేయకపోతే మరి ఇంకెవరు వేస్తారు? మీకోసం, మీ వలన, మీ చేత ఎన్నుకోబడేదే ప్రభుత్వం, అందుకే మీరు ప్రేక్షకపాత్రను వీడాలని ఫిర్యాదుదారులుగా, విమర్శకులుగా ఉండిపోకూడదని, ప్రజాస్వామ్యంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.అన్నింటినీ అరచేతి లోకి తీసుకొచ్చింది ఇంటర్నెట్, అన్ని వ్యవహారాలు ఎలా సాగుతాయి, మీ అభ్యర్థులు ఎవరు, వాళ్ల ప్రణాళికలేంటీ అన్నవి తెలుసు కొండని, న్యూస్ పేపర్ చదవండి, వార్తలు చూడండి, స్నేహితుల్ని, కుటుంబ సభ్యుల్ని అడగండని, దయచేసి ఓటు వేసే విషయంలో ఉదాసీనతను చూపించొద్దని మీ భవిష్యత్తును నిర్ణయిం చాల్సింది మీరేనన్నారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అందుకే ప్రతి ఒక్కరు మీ ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించు కొండని, ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయండని, మీరు ఎన్నుకునే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలే మిమ్మల్ని ప్రభావితం చేస్తాయి అందుకే ఆ విలువైన ఓటును నోటుకు అమ్ముకోవద్దని ఆకాంక్షించారు. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని దానికి ఎంతో సార్థకత ఉంటుందని, మీకు తెలుసా ఇప్పటికీ ఓటు హక్కు లేక ప్రభుత్వాలను ఎన్నుకోలేకపోతున్న దేశాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు వేయడం మన హక్కు, ఈ హక్కు కోసమే మన పూర్వీకులు ఎన్నో పోరాటాలు చేశారని, మనకు లభించే ఈ వోట్ హక్కును స్వచ్ఛందంగా అందిపుచ్చుకుందాం, మెరుగైన భారతావని కోసం ప్రతి ఒక్కరు ఓటును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.

9, 29, 31వ డివిజన్‌లలో అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం పట్టణం 9 , 29, 31వ డివిజన్‌లలో రామకృష్ణ నగర్, ధర్మపురి రోడ్డులో నటరాజ్ కోలనీ, సుంకరి వీధి, గోశాల, కోట్ల మాదప్ప వీధి, ఆబాద్ వీధి తదితర ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ వైకాపా పాలన అంతా రివర్స్ లో వెళ్తూ ధ్వంసం చేయడమే కానీ నిర్మించడం చేతకాని ప్రభుత్వం అని విమర్శించారు. ప్రజావేదిక తో ధ్వంసం చేయడం ప్రారంభించిన ఈ వైకాపా ప్రభుత్వం విజయనగరం కు చెందిన ద్వారపూడి లో ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ ను ధ్వంసం చేసి విజయనగరం ప్రజలకు అన్యాయం చేసారని అన్నారు. టిడ్కోగృహాలను లబ్దిదారులకు ఇవ్వకుండా అన్యాయం చేసారని, ఈ విధంగా పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తుందని తెలిపారు. మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పధంలో తీసుకువెళ్లాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను అందజేస్తున్న అదితి విజయలక్ష్మి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా మహిళలకు వరం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని అందులో వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు వరం' అని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బాడంగి మండలంలో ఉన్న 949 స్వయం సహాయక సంఘాల్లో గల 10629మంది డ్వాక్రా అక్క, చెల్లెమ్మలకు ఆసరా పథకం కింద రూ.4 కోట్ల 68లక్షల రూపాయల నమూనా చెక్కును ఆయన మహిళ సంఘాలకు అందజేశారు. బిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటానని చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్పి చివరగా నట్టేట ముంచాడని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందుకు చెప్పినట్టుగా నాలుగు విడతలలో వైయస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశాడని అన్నారు.మహిళా పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డిఅనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. పచ్చ పత్రికలు కావాలనే ప్రభుత్వంపై, తమపై దుశ్రప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా తమ గెలుపును ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరి, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, వైస్ ఎంపీపీ రమేష్,పార్టీ అధ్యక్షుడు వెంకట నాయుడు,యువత అధ్యక్షుడు వంగపండు రమేష్, జెసిఎస్ కన్వీనర్ శంకర్రావు,ఎంపీపీ ప్రతినిధి మధు,వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలతో స్కూల్ నూతన భవనం పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం, అలజంగి పంచాయతీ, హేమలెట్ గ్రామం విశ్వనాధపురంలో జడ్పీటీసీ (జిల్లా పరిషత్) నిధులు 10 లక్షలతో స్కూల్ నూతన భవనం పనులకు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి ఎంపీపీ ప్రతినిధి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి జిల్లా వైసీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, గ్రామ సర్పంచ్ రఘుమండ త్రినాధ్, మాజీ సొసైటీ అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు రేవళ్ళ సత్తిబాబు, విశ్వనాధపురం గ్రామంలో జడ్పీటీసీ గ్రాంట్ సుమారు 10 లక్షలతో స్కూల్ నూతన భవనం నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వున్న అన్ని గ్రామాలను మంత్రి బొత్స సత్యన్నారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కృషితో చీపురుపల్లి మండలంలో ఉన్న అన్ని పంచాయితీలను అభివృద్ధిచేస్తామని తెలిపారు, మా దృష్టి స్థానిక పెద్దలు మరియు సత్తిబాబు గ్రామలో స్కూల్ భవనం శిథిలావస్థలో ఉండి అక్కడే విద్యార్థులు చదువుతున్నారు. వారి నూతన భవనం కావాలి అన్న విషయం తీసుకు వచ్చిన వెంటనే జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్ళామని, వెంటనే జిల్లా పరిషత్ నిధులు నుండి 10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు ఇప్పిలి అనం తం, జడ్పీటీసీ ప్రతినిధి జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, గ్రామ సర్పంచ్ రఘుమండ త్రినాధ్, మాజీ సొసైటీ అధ్యక్షులు బెల్లాన త్రినాథ రావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు రేవళ్ళ సత్తిబాబు, రేవళ్ళ తిరుపతి, నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రభాత్ కుమార్, జన స్కూల్ కమిటీ చైర్మన్, మండల యసి సెల్ మెంబెర్ రవి గ్రామ పెద్దలు, మహిళాలు వార్డ్ మెంబెర్స్, నాయకులు, స్కూల్ హెచ్ఎం వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడమే ముఖ్యమంత్రి ధ్యేయం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పునరుద్ఘాటించారు. శనివారం స్థానిక తోటపాలెం, బాలాజీ నగర్‌లో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ ప్రగతి కేంద్రాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులను ఏర్పాటు చేశారు. పేపర్ ప్లేట్లు తయారీ, ఆర్టిఫిషియల్ జువెలరీ, కంప్యూటరైజెడ్ ఎంబ్రాయిడరీ, క్లాత్ బ్యాగ్స్ తయారీ, స్క్రీన్ ప్రింటింగ్ కేంద్రాలను లాంచనంగా ప్రారంభించి, సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేకరకాల సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు. స్వయం ఉపాధి పథకాలను ప్రోత్సహించే విధంగా సబ్సిడీ రూపంలో రుణాలు మంజూరు చేస్తూ మహిళల్లో చైతన్యాన్ని తీసుకు వస్తున్నారన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించిన నట్లయితే ఆయా కుటుంబానికి అండగా నిలవగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలను కూడా మహిళల పేరునే రిజిస్ట్రేషన్ చేయించే ఏర్పాటులు చేస్తున్నా రన్నారు. ప్రతి పథకాన్ని మహిళలకే అందే విధంగా చూడడం విశేషం అన్నారు. పరిపాల నను ప్రజల వద్దకు తీసుకు వెళ్తున్న పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు విడిచి రోజు నీటిని పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. తమ పాలన పైన, సేవలను ప్రజలు గుర్తించి గత మున్సిపల్ ఎన్నికలో 48 కార్పొరేట్ స్థానాలలో గెలిపించాలని గుర్తు చేశారు. దీంతో మరింత బాధ్యతగా వ్యవహరించి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. మరోసారి తనని గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. పెద్ద చెరువును అభివృద్ధి చేసి బోట్ షికారు ఏర్పాటు చేస్తానన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తుందన్నారు. అందువలన మరలా ఓటు అడిగే హక్కు జగన్మోహన్ రెడ్డికే ఉందని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా ఆయనను గెలిపించినట్లైతే రాష్ట్రం అన్ని విధాలా అభ్యున్నతి వైపు దూసుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్, కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, మెప్మా పి.డి.సుధాకరరావు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు జివి రంగారావు,రేగాన రూపా దేవి, గాదం మురళి, జోనల్ ఇన్చార్జులు మారం బాల బ్రహ్మారెడ్డి,బొద్దాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు దృష్టికి చిట్టంపాడు గిరిజనుల సమస్యలు

చిట్టంపాడులో గిరిజన బాధితులను శ్రీ భరత్ పరామర్శ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి శృంగవరపుకోట మండలం, బొడ్డవర పంచాయితీ శివారు చిట్టంపాడు, ఇతర గిరిశిఖర గ్రామాల గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ మతుకుమిల్లి శ్రీభరత్ హామీ ఇచ్చారు. చిట్టంపాడు గ్రామంలో వారం రోజుల వ్యవధిలోనే ఒకే గిరిజన కుటుంబానికి చెందిన ఇద్దరు, మరో వారం వ్యవధిలో ఒక పసిబిడ్డ మృతిచెందిన విషయం విధితమే. చిట్టంపాడు గ్రామంలో బాధిత గిరిజన కుటుంబసభ్యులను టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ మతుకుమిల్లి శ్రీభరత్, శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ కోళ్ల లలితకుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం పరామర్శించారు. మృతుల కుటుంబసభ్యులకు శ్రీభరత్ ధైర్యం చెప్పారు. శ్రీభరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ గిరిజనులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మీ సమ్యసలను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి చిట్టంపాడు గ్రామ సమస్యలన్నీ తీర్చేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఇవన్నీ కేవలం సరైన రోడ్డు మార్గం, ఆస్పత్రి వసతి లేక మృతి చెందడం కేవలం ప్రభుత్వ వైఫల్యమే అని శ్రీభరత్ వ్యాఖ్యానించారు. "ఫ్యామిలీ డాక్టర్", "వైఎస్సార్ క్లినిక్" అంటూ ప్రగల్భాలు పలికే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ మరణాలకు కారణం అని ఆయన విమర్శించారు. పంచాయితీకి ఒక వైఎస్సార్ క్లినిక్ అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని, కానీ నిజంగా వాటిలో కనీసం 50% కూడా అమలు కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ ఇలాంటి దుస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో గతంలో టీడీపీ హయాంలో ఫీడర్ అంబులెన్సు తెచ్చామని, ఇప్పుడు వాటిని పక్కన పడేసి గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గిరిజనులకు ఏమి మేలు చేశారో చెప్పండి..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఎస్.కోట మండల పార్టీ ప్రచార కార్యదర్శి ఇందుకూరి శ్రీనురాజు, రాష్ట్ర విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), వార్డు మెంబెర్ పెదగాడ రాజు, ఎస్.కోట మండల ఐటీడీపీ అధ్యక్షులు గనివాడ బంగారు నాయుడు, సరిపల్లి సురేష్ (హైటెక్), మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

సింగరాయిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ వెంకట్రావు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి గ్రామంలో శనివారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ బీసీ కాలనీ ప్రధాన వీధిలలో మురుగు కాలువలలో పూడిక తీత పనులు చేపట్టి పూడిక తీయిస్తున్నారు. ఈ పనులను గ్రామ సర్పంచు నిరుజోగి వెంకటరావు పర్యవేక్షణ చేస్తున్నారు. అలాగే కాలువలలో తీసిన పూడికను ట్రాక్టర్ల సహాయంతో తరలించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుతో పాటు పంచాయతీ కార్యదర్శి టి.కన్నం నాయుడు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రికార్డులను భద్రంగా ఉంచండి

ఇఆర్‌వో మురళీకృష్ణ

విశాలాంధ్ర-జామి: బిఎల్‌వోలు తమవద్దనున్న ఓటర్ల జాబితాలకు సంభందించిన రికార్డులను భద్రంగా ఉంచాలని ఎస్‌కోట నియోజకవర్గ ఇఆర్‌వో, స్పెషల్ డిప్యూటీకలెక్టర్ పి. మురళీ కృష్ణ సూచించారు. శనివారం జామిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికలకు సంభందించిన విషయాలపై సమావేశం నిర్వహించారు. ప్రతీ బిఎల్‌వో ఓటర్ల జాబితాపై పూర్తి స్థాయిలోఅవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్కడైనా తప్పిదం జరిగితే వెంటనే ఉన్నతాధికారుల సహకారంతో సరిదిద్దుకో వాలన్నారు. ఎన్నికల కమీషన్ నిభందనల మేరకు అందరూ పనిచేయాల్సి ఉందన్నారు. గ్రామాలలో ఓటర్ల జాబితాపై ఎవరి వత్తిడి వచ్చినా, వివాదస్పదంగా ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల ఆదేశాలను పాటించాలన్నారు. ఈసమావేశంలో ఎఇఆర్‌వో, జామి తహశీల్దార్ జి.రాంబాయి, ఎస్‌కోట ఎన్నికల డిటి రమణమ్మ, జామి డిటి సునీత, ఆర్‌ఐ శ్రీదేవితోపాటు కార్యాలయ సిబ్బంది, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఒక్కఅవకాశం ఇవ్వండి : గర్బాపు ఉదయభాను విజ్ఞప్తి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉన్నత విద్యావంతుడునని,స్వచ్ఛందంగా ఉద్యోగాన్ని విడిచిపెట్టి గత 14ఏళ్లుగా ప్రజలమధ్య ఉంటున్నానని, ప్రజలకు సేవ చేస్తున్నానని,తనకు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఒక్కఅవకాశం ఇవ్వండని గర్భాపు ఉదయభాను విజ్ఞప్తిచేస్తున్నారు. నియోజకవర్గంలోని మూడుమండలాల్లో ఉపాధిహామీ పథకం పనులువద్దకు ప్రతీ రోజు వెళ్ళివారితో మాట్లాడి వారిదాహాన్ని తీర్చేందుకు టాటాగ్లూకోజ్ ప్యాకెట్లను అందజేస్తున్నారు. దీంతోపాటు గత మూడు నెలలనుండి పెద్దఎత్తున అటో ద్వారా ప్రచారం, ఎక్కడికక్కడ పెద్ద గోడ పత్రికలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయనను కలిసిన విశాలాంధ్రతో మాట్లాడుతూ గతమూడేళ్లుగా తాను నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు ఎన్నోసార్లు వెళ్లానని, ఉపాధి హామీ పథకం వేతనదార్లని ఎన్నోసార్లు కలిసినట్లు తెలిపారు. తానుఎన్నికల్లో పోటీచేయడం తథ్యమని తెలిపారు. అన్ని గ్రామాల్లో తనకు మంచి ఆదరణ ఉందనిచెప్పారు. నియోజకవర్గ ప్రజలు తనకు ఒకఅవకాశం ఈదపా ఇవ్వాలని కోరారు.

ఉద్యోగుల పేరుతో తప్పుడు ప్రకటన చేయడం సమంజసం కాదు

మిమ్స్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ల శ్రీను, బి ఏ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్. మిమ్స్ ఉద్యోగుల పేరుతో తప్పుడు ప్రకటన చేయడం సమంజసం కాదని మిమ్స్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ల శ్రీను, బిఏ శ్రీనివాసరావు అన్నారు శనివారం వారు మాట్లాడుతూ మిమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పేరున ఒక వ్యక్తి అధ్యక్షునిగా ప్రకటన చేసినవన్నీ అవాస్తవమన్నారు. గతంలో యూనియన్ అధ్యక్షులుగా ఉన్న ఆయన కరోనా సమయంలో కలెక్టర్ ఆదేశాలు ధిక్కరించి కార్మికులతో సమ్మె చేయించి అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలిగించడం జరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని సుమారు 20 మంది ఉద్యోగులను తీసివేయడానికి కారణం ఆయనే అన్నారు. దీనిని గుర్తించిన ఉద్యోగులందరూ ఆయనను అధ్యక్ష స్థానం నుండి తీసివేయడం జరిగిందన్నారు. %ఎఱఎం% ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కు ఇప్పుడు ప్రకటనలు చేస్తున్న వ్యక్తికి ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మరల కొంతమంది ఉద్యోగులకు తప్పుడు వాగ్దానాలతో ప్రలోభ పెట్టి వారికి భయభ్రాంతులకు గురిచేసి వారి జీవితాలతో ఆడుకునేందుకు ప్రస్తుతం వారితో గత మూడు రోజులుగా సమ్మె చేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే యూనియన్ యాజమాన్యం స్నేహ పూర్వక వాతావరణం లో అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కావున బయట వ్యక్తుల ప్రమేయం యూనియన్ కు అవసరం లేదన్నారు. తప్పుడు ప్రకటన చేస్తున్న వారి మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు.

దగా డీఎస్సీ కాదు.. మెగా డీఎస్సీ కావాలి

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: డీఎస్సీ పేరు తో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల ను దగా చేస్తోందని జనసేన నేత గురాన అయ్యలు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అదిగో మెగా డీఎస్సీ ఇదిగో మెగా డీఎస్సీ అంటూ ఊరించి నాలుగున్నర ఏళ్ల తర్వాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వనికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు మెగా డీఎస్సీ అని చెప్పిన ప్రభుత్వం ఇన్నాళ్లూ కాలాయపన చేసి, తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి సీఎం జగన్ కు నిరుద్యోగులు గుర్తొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో మరోసారి మోసం చేయడానికి మెగా డీఎస్సీ పేరుతో మెగా దగా చేయడానికి సిద్ధమయ్యాడని దీన్ని నిరుద్యోగులు గమనించాలని కోరారు. రాష్ట్రంలో 21వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100తో మమ అనిపిస్తున్నారని. ఇది నిరుద్యోగులను, ప్రజలను మోసం చేయడం కాదా? అంటూ ప్రశ్నించారు. 2013లో రద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని అమలు చేయడం అన్యాయమన్నారు. జగన్ మాయమాటలు నమ్మొద్దు అని నిరుద్యోగులకు సూచించారు. జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడంతో వైసీపీ మాటలు నమ్మిన నిరుద్యోగ యువత ఇప్పుడు నిరుత్సాహ పడుతుందన్నారు. నిరుద్యోగులకు అండగా జనసేన పార్టీ వుంటుందన్నారు.జనసేన-టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను గుర్తించి, లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

ఎస్.కోట స్నేహ సంస్థ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్.కోటకు చెందిన "స్నేహ" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టుకు విశేష స్పందన వచ్చినట్లు స్నేహ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, అధ్యక్షులు అట్లూరి శ్రీవెంకట్రావు, కార్యదర్శి మంథా సుబ్బారావు, డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, వి.రాము తెలియజేశారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిం చాలని ఉద్దేశంతో ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టులో 102 మంది విద్యార్థులకు గాను 99 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉమామహేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, ఉపాధ్యాయులు రహీమ్ షేక్ లాల్, వెంపటాపు ఈశ్వరరావు, వి.ఈ. సత్యనారాయణ, పి ఎం సి చైర్మన్ తగరంపూడి రమణ పాల్గొన్నారు.

సచివాలయాల ఔన్నత్యాన్ని మరింత ఇనుమడింపజేయాలి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మెరుగైన పౌర సేవలను అందించి సచివాలయాల ఔన్నత్యాన్ని మరింత ఇనుమడింపజేయాలని సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు కార్యదర్శులకు సూచించారు. శనివారం 40వ నెంబర్ సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలను ఏ విధంగా అమలుచేస్తున్నారన్న విషయమై ఆరాతీశారు. ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చూపుతున్న శ్రద్దను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు సులభతరమైన పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. అందుకు తగ్గట్లుగా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యల ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో మరింతగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టిపిఆర్ఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తాసిల్దార్ సుధాకర్

విశాలాంధ్ర-వంగర: మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అరసాడ ప్రాథమిక పాఠశాలను వంగర తాసిల్దార్ కే సుధాకర్ రావు శనివారం పరిశీలించారు. మౌలిక వసతులకు పరిశీలించి మౌలిక వసతులకు సంబంధించిన పనులు పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ 1 ప్రవీణ్ కుమార్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నేహ సంస్థ ప్రతిభా పరీక్ష

విశాలాంధ్ర-శృంగవరపుకోట: స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి సంవత్సరం వలనే ఈ సంవత్సరం కూడా శృంగవరపుకోట, వేపాడ మండలాల్లో గల ఎస్.కోట బాలికల ప్రాథమికోన్నత పాఠశాల, ధర్మవరం, కొట్టాం, వెంకటరమణపేట, తిమిడి, బొద్దాం, సోంపురం ప్రాథమికోన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న సుమారు 470మంది విద్యార్థులకు శనివారం ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రతి పాఠశాల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సంస్థ వార్షికోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానం చేస్తామని సంస్థ అధ్యక్షులు ఏఎస్ వెంకట్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమము సంస్థ కార్యదర్శి మంథా సుబ్బారావు, సభ్యులు డాక్టర్ పి.వరలక్ష్మి, రామనారాయణ, పి.శ్రీరాములు, ఎం. శ్రీనివాసరావు, వి జగన్నాథం, ఎండీఎస్ ప్రసాద్, సీతారాం మూర్తి, పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించారు.

సత్య డిగ్రీ ,పీజీ కళాశాల లోఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో గత సంవత్సరం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 18మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు, సర్టిఫికేట్ మెడల్ నుమజ్జి రామారావు, కళావతమ్మ, బొత్స గురునాయుడు, ఈశ్వరమ్మ దంపతుల మెమో రియల్ స్కాలర్షిప్-2024 ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్య విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి , కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం.శశిభూషణ రావు,మజ్జి అనురాధ గురునాయుడు దంపతులు, రామారావు దంపతుల చిత్ర పటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.అనంతరం ఝాన్సీలక్ష్మి చే విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, చదువుపట్ల శ్రద్ధ కనపరుస్తూ, తల్లి తండ్రులను గౌరవిస్తూ ఉన్నతమైన జీవితాన్ని పొందాలని అన్నారు.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఎక్కువమంది బాగా చదివి వచ్చే విద్యా సంవత్సరంలో ఈ స్కాలర్షిప్ ను అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులు మాట్లాడుతూ విద్యని, ఉపాధిని అందిస్తున్న సత్య విద్యాసంస్థలకు ఎంతగానో ఋణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, అధ్యాపకులు, విద్యార్థులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి

నియోజకవర్గ ఈఆర్వో పి. మురళీకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాబోయే సాధారణ ఎన్నికల విధులను చిన్నపాటి తప్పులకు ఆస్కారం లేకుండా ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలు సక్రమంగా నిర్వర్తించాలని నియోజక వర్గ ఈఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.మురళీకృష్ణ ఆదేశించారు. ఎస్.కోట రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్జీవో హోంలో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందితో ఈఆర్వో మురళీకృష్ణ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సజావుగా వుండేలా ఇప్పటికే చర్యలు తీసుకున్నారని, మరోసారి సరిచూసుకోవాలని సూచించారు. అందరం కలిసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ నారాయణమ్మ, అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

పాత బగ్గాములో ప్రమాదక స్థాయిలో విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని పాతబగ్గంలో విద్యుత్ తీగలు స్తంభాలు ప్రమాదకర స్థాయిలో క్రిందికి వేలాడుతున్నాయి అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఏ ప్రమాదం వస్తుందో అని ప్రజలు భయభ్రాంతులు అవుతున్నారు ఈ సమస్యపై అధికారులకు చెప్పిన స్పందన లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తెర్లాం టీం ఎంపిక

విశాలాంధ్ర-తెర్లాం :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తెర్లాం మండలం విజయరాంపురం గ్రామ సచివాలయం వాలీబాల్ టీం జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని రాష్ట్ర స్థాయిలో ఆడటానికి ఎంపికయింది. సంతోషంగా ఉందని విజయరాంపురం గ్రామ సర్పంచి మరియు పెద్దలు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

సర్వేలలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు

విశాలాంధ్ర-తెర్లాం : శనివారం. మండల పరిషత్ ప్రజా సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన మండల పరిషత్ అధికారి (బి. మధుసూదనరావు)ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ కీలకం కావున కార్యదర్శులది అందులో కీలక పాత్ర అని, అందరూ కూడా ఇదివరకు ఏ విధంగా ఐతే పనిచేసారో అంతకు మించి ఫలితాలను అందించాలని, పథకములను ప్రజలకు చేరవేయడంలో, సర్వేలలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోబడతాయి అని తెలపడం ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎండిఓ సూచించారు.

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ను కలిసిన ఐటిడిఎ పీవో కల్పనా కుమారి

విశాలాంధ్ర-సీతంపేట: శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గా నూతనంగా నియమించబడిన మనజీర్ జిలానీ సమూన్ ను ఐటిడిఏ పీవో కల్పనకుమారి శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతంపేట, ఐటిడిఎకు సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి మరియు టూరిజం అభివృద్ధి, గిరిజన అభివృద్ధి పై పీవో కలక్టర్ కు వివరించారు.

గ్రామ సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలంలో లక్కీడం బోనంగి గ్రామాలలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఎమ్మెల్సీ సురేష్ బాబు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ సెంటర్లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పల నరసయ్య మాట్లాడుతూ ప్రజల ముంగిటికే ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో వాలంటీర్ సచివాలయ వ్యవస్థలు ప్రవేశపెట్టారని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలను 99 శాతం నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీరుబండి హైమావతి జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలిముత్యాల నాయుడు వైసిపి సీనియర్ నాయకులు నారాయణ మూర్తి రాజు సర్పంచ్ సోంబాబు ఎంపీటీసీ పట్నాల శివ భారతి ఎంపీడీవో భవాని తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఏవో శ్యాం కుమార్ ఉద్యానవన శాఖ అధికారి అనిత వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య రెసిడెన్సియన్లో ఒడిస్సా వ్యక్తి అనుమానస్పద మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం సూర్య రెసిడెన్సీ లో ఇందు భూషణ్,(45)అనే ఒడిశాకు చెందిన కన్సల్టెంట్ అనుమానాస్పద మృతి లో మృతి చెందాడు. మృతి సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-రామభద్రపురం: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుం బాలను స్థానిక ఎమ్మెల్యే వెంకట చిన్నప్ప లనాయుడు శనివారం కుటుంబాలు ఇంటి కెళ్లి పరామర్శించారు. ఆరికి తోటలో కిర్ల లక్ష్మి. కోటశిర్లంలో తాడ్డి సత్యవతి కార్యకర్తలు మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల యువత అధ్యక్షులు ఏకనాథ్ పాల్గొన్నారు.

బాబు సూరిటిభవిష్యత్ గ్యారెంటీ లో వాసుదేవ నాయుడు

విశాలాంధ్ర-వంగర : వంగర మండలంలో నంగాం మద్దువలస ఎం సీతారాంపురం గ్రామపంచాయతీలో బాబు సూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు బొత్సవాసుదేవరావు నాయుడు ఆయనతోపాటు భూత్ ఇన్చార్జీలు గ్రామ పెద్దలు బొడ్రోతు అప్పలనాయుడు (మాజీ ఎంపీటీసీ) బోను ఆనంద్ రావు గురుబిల్లి శ్రీనివాసరావు బొడ్రోతు కూర్మినాయుడు ఆధ్వర్యంలోసంగాం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం పై అవగాహన



విశాలాంధ్ర-పాచిపెంట : పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా మానసిక ఆరోగ్యం పై నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలో గల పి .కోనవలస ఏపీ టీ డబ్ల్యూ ఆర్ జూనియర్ కాలేజ్ వద్ద శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ప్రిన్సిపాల్ జె ఎస్ కే రాజు నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. వేణుగోపాలరావు నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది మోహన్ రావు నాగరత్నం విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటూ క్రమశిక్షణతో మెలగాలని వారన్నారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నేటి సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసిల్దార్ దారుణ హత్యకు నివాళులు

విశాలాంధ్ర-బొండపల్లి : మండలంలోని నూతనంగా జాయిన్ అయినా తహసిల్దార్ రమణయ్య దారుణ హత్యకు గురైన సంఘటన విధితమే మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కోరాడ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఈ సమావేశంలో తహసిల్దార్ మరణానికి కారకులైన వారిని విడిచి పెట్టవద్దని వారికి మరణశిక్ష వేసే వరకు పోరాడుతామని అన్నారు అనంతరం తహసిల్దార్ కార్యాలయమును మూసివేయాలని మౌనం పాటించాలని కోరారు. సమావేశంలో మాజీ జడ్పిటిసి బండారు బాలాజీ కని మేరక క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డు ఉమామహేశ్వరరావు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

హత్యకు గురైన తహశిల్దార్ రమణయ్య కు రెవెన్యూ సిబ్బంది సంతాపం

విశాలాంధ్ర -కురుపాం: విజయనగరం జిల్లా బొండపల్లి మండలం తహసీల్దార్ ఎస్.రమణయ్య హత్యకి గురికావడంతో నిరసిస్తూ శనివారం కురుపాం మండలంలోని రెవెన్యూ సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం వ్యక్తం చేసి కార్యాలయంలో నివాళులర్పించారు. నిందితులను సకాలంలో పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.రమేష్ కుమార్, ఉప తహసీల్దార్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

58 ఏళ్ళు దాటిన వారికి ఎన్నికలు విధుల్లో మినహాయింపు ఇవ్వాలి...

విశాలాంధ్ర-కురుపాం: 58 సంవత్సరాలు దాటిన అన్ని శాఖల ఉద్యోగులకు ఎన్నికల విధులు నుండి మినహాయింపు ఇవ్వాలని ఏపీ ఎస్ టి యు ఎస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రినాధరావు ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడతు 58 సంవత్సరాలు దాటిన ఉద్యోగులు వయోభారంతో ఇబ్బంది పడుతుంటారని ఎన్నికల విధులు నిర్వహించాలంటే వారికి చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అంతేకాకుండా బాలింతలకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి ఉద్యోగులు ఆరోగ్యపరంగా ఇబ్బందిలు ఉంటాయి కావున వీరందరినీ ఎన్నికల విధులు నుండి మినహాయింపు ఇవ్వాలని ఏపీ ఎస్ టి యు ఎస్ యూనియన్ అధికారులకు ప్రభుత్వానికి కోరుతున్నామని తెలిపారు.

తహశీల్దార్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర -గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ రాములమ్మ అనేక అవినీతి కార్యక్రమాలు చేపట్టారని ఒక గిరిజన యువకుడి మైగ్రేషన్ సర్టిఫికెట్ విషయంలో పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేసినందుకు గాను అన్యాయాన్ని ప్రశ్నించిన గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు పై ఆరోపణలు చేస్తూ కించపరిచారు. ప్రజలపక్షాన నిలిచి ప్రశ్నించి నిజాయితీ సర్పంచ్ పై ఈ విధమైన ఆరోపణలు చేయడం పట్ల ప్రజలు తీవ్రంగా ఖండించడమే కాకుండా సదరు తహసిల్దార్ పరువురిని వేధించి అక్రమంగా అవినీతిగా లంచాలు డిమాండ్ చేసిన వ్యవహారంపై అధికారులు బహిరంగంగా విచారణ జరిపించాలని డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు.

తాసిల్దార్ హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-రామభద్రపురం : రెండు రోజుల క్రితం విధుల్లో చేరిన బొండపల్లి తాసిల్దార్ రమణయ్య విశాఖలో అతని ఇంటి వద్దదారుణ హత్యకు గురి కావడం చాలా బాధాకరమని స్థానిక తాసిల్దార్ సులోచారాన్ని అన్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద హత్యకు నిరసనగా రెవెన్యూ సిబ్బంది నిరసన తెలియజేశారు. అనంతరం సులోచనరాని మాట్లాడుతూ హత్యకు గల కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షిస్తే రమణయ్య కుటుంబానికి న్యాయం చేసిన వారమి అవుతామని అన్నారు. రెవెన్యూ ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదని నిజాయితీగా పనిచేసిన వారిపై రౌడీ మూకలు రెవెన్యూ వారిపై దాడులు జరుపుతూనే ఉన్నారని అన్నారు. సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలే తప్ప రెవెన్యూ వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిటి సుబ్బారావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కోళ్ళ దంపతులను పరామర్శించిన విశాఖ డెయిరీ ఛైర్మెన్ ఆడారి ఆనంద్ కుమార్

విశాలాంధ్ర-వేపాడ: స్వర్గీయ మాజీ మంత్రి కోళ్ళ అప్పల నాయుడు భార్య కోళ్ళ పైడితల్లమ్మ గత శుక్రవారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ దంప తులను లక్కవరపుకోట లోని వారి స్వగృహంలో విశాఖ డెయిరీ ఛైర్మెన్ ఆడారి ఆనంద్ కుమార్,టీడీపీ జిల్లా మాజీ పార్టీ అధ్యక్షులు పూసపాటిరేగ మాజీ ఎంపీపీ మహంతి చిన్నం నాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ కోళ్ల కాటమయ్య మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. అనంతరం స్వర్గీయ కోళ్ళ పైడితల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ మేనేజర్, సూపర్వైజర్లు, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), విశాఖ టీడీపీ పార్లమెంటరీ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణ మూర్తి, మాజీ ఎంపీటీసీ మళ్ళా రామకృష్ణ, వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, పార్టీ నాయకులు కొట్టాన కృష్ణ, గుంటపల్లి దేముడు నాయుడు గోకేడ నాగభూషణం, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో టిడిపి పర్యటన

విశాలాంధ్ర-సీతంపేట: దేవానపురం పంచాయతీ పరిధిలో గల రుక్మిణి గూడ గ్రామలలో పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి "బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ గెదెల కాంతారావు, సీనియర్ నాయుకులు సవర సోదంగి, తెలుగుయువత అధ్యక్షులు సిరిపురం జగదీశ్, లీలాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ..

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు

పనిపట్ల అంకితభావం కలిగినవ్యక్తిగా అయనకు ప్రత్యేక గుర్తింపు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత జిల్లాలో ఉత్తమ అధికారిగా మెరుగైన సేవలను జిల్లారెవిన్యూ అధికారి వెంకటరావు అందజేసారని, వృత్తిపట్ల అంకితభావం కలిగిన వ్యక్తని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బదిలీపై వెళుతున్న జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ జిల్లా రెవిన్యూ అధికారని ప్రశంసించారు. పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు చక్కటి సమయస్ఫూర్తిగల అధికారన్నారు. నూతన పోస్టింగ్ కు మరింత వన్నె తేగలరనిఆకాక్షించారు. జిల్లాఅదనపు ఎస్పీ డా దిలీప్ కిరణ్ మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసు శాఖల మధ్య మంచి సమన్వయం చేశారన్నారు. అనునిత్యం అందుబాటులో ఉండి సమాచార లోపం లేకుండా పనిచేశారని తెలిపారు. బదిలీపై వెళుతున్న జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా రెవిన్యూ అధికారిగా పనిచేయడం గొప్ప సంతృప్తి ఇచ్చిందన్నారు. కలెక్టర్ మంచి పని,సంస్కృతిని కల్పించారని తెలిపారు .కొత్త జిల్లా అభివృద్ధిలో తాను సభ్యుడిగా ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు. జిల్లా అధికారులు బాగా పనిచేయుటకు చక్కని అవకాశం కలెక్టర్ కల్పించారని ఆయన చెప్పారు. పనిలో ఎక్కడా రాజీపడకూడదని ఆయన స్పష్టం చే శారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి గా పనిచేసి బదిలీ అయిన ఎం. లావణ్య, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి కేశవనాయుడు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎన్.కృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి కె. రామ కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎస్ వేణుగోపాల రావు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్. వేంకటేశ్వర రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎల్ అశోక్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఖజానా అధికారి ఏ మన్మథ రావు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ పాలన వద్దు- సుపరిపాలనే ముద్దు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించారని, నేడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన డ్రగ్స్ పాలన సాగుతోందని విజయనగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు.శనివారం నాడు స్థానిక అశోక్ బంగ్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో యువత డ్రగ్స్ కు బానిసలుగా మారిపోతున్నారని మండిపడ్డారు. డ్రగ్స్కు బానిసైతే హత్యలు, దొంగతనాలు పెరిగిపోతున్నాయన్నారు. ఆనాడు చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో గంజాయికి బదులుగా కాఫీ తోటలు సాగుకు సహాయసహకారాలు అందించారన్నారు. ఈనాడు స్కూల్స్లో కూడా గంజాయి విచ్చల విడిగా దొరుకుతుందన్నారు తల్లిదండ్రులు పిల్లలనిబడికి పంపాలంటే భయపడు తున్నారన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వర్గాన్ని పట్టించు కోకుండా సైకో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని మండి పడ్డారు. జనవరిలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ తీస్తామని చెప్పి ఒక్క జాబ్ క్యాలెండర్ తీయలేదు అన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఊసే లేదన్నారు. నిన్న కాక మొన్న ప్రకటిం చిన డీస్సీ ఎన్నికల డీఎస్సీ అన్నారు.అందులో 6వేల ఉద్యోగాలు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిరుద్యో గులు చంద్రబాబు ను ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు,కనకాల మురళీమోహన్,కంది మురళి నాయుడు, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం : రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

విశాలాంధ్ర-వేపాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం, సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. మండలంలోని వావిలపాడు,నల్లబిల్లి, చిన్నగుడిపాల, నీలకంఠరాజుపురం, కె.ఆర్ పేట, కుమ్మపల్లి,బల్లంకి, బానాది,గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అను కార్యక్రమం లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లబిల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో గొంప కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి,సంక్షేమం కుంటుపడిందన్నారు.ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టిన జగన్ ముఠా సొంత అభివృద్ధికి రాష్ట్రాన్ని దోసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, బల్లంకి,బొద్దాం గ్రామాల మాజీ సర్పంచులు గొర్లె నాగరాజు, జనపరెడ్డి ఈశ్వరరావు పలు గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : దివ్యంగులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు శనివారం బొబ్బిలి అగ్రికల్చ ర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆయన చేతులు మీదుగా దివ్యంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాలు అవినీతి రహితంగా శత శాతం అమలు చేస్తున్నారని రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.గతంలో డివిజన్ లో నిర్వహించిన ఎంపిక శిబిరాల్లో దివ్యంగుల వివరాలు సేకరించి వారందరికీ ప్రస్తుతం ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి,జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు న్యాయం మాజీ ఎమ్మెల్సీ సంధ్యారాణి

విశాలాంధ్ర-మెంటాడ: తెలుగుదేశం పార్టీ హయాం లోనే బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందని టీడీపి పొలిట్ బ్యూరో సభ్యురాలు మరియు శాసన మండలి మాజీ సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం మెంటాడలో జరిగిన జయహెూ బీసీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలు అణచివేతకు గురయ్యారని విమర్శించారు. ఆ వర్గాన్ని జగన్ రెడ్డి ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు విధులు లేకుండా ఉత్సవ విగ్రహాల్లా మార్చారని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో మళ్లీ కపట ప్రేమ నటిస్తూ మరోసారి మోసం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, బీసీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీసీలంతా సంఘటితంగా ఉండాలని సూచించారు. రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. వైసీపీకి ఈ ఎన్నికల్లో అభ్యర్థులు కరువై ఆపసోపాలు పడుతూ ఎమ్మెల్యేలు, ఎంపీలను బదిలీ చేస్తున్నారని ఎద్దేవాచేశారు. జగన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా ఓటమి తప్పదని సంధ్యారాణి అన్నారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు చలుమూరి వెంకటరావు,జి. అన్నవరం,రెడ్డి ఆదినారాయణ,రెడ్డి ఎర్నాయుడు, అర్ రవిశంకర్,అర్ సత్యనారాయణ,రామ చంద్రుడు,చిన్నం నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ ఎక్కిన 400 మంది

జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మడి సంధ్యారాణి



విశాలాంధ్ర-మెంటాడ : ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పట్ల విసుగు చెంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన 400 కుటుంబాలు పార్టీ నీ వీడి తెలుగుదేశం పార్టీ లో పోలేట్బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మండల పార్టీ అధ్యక్షులు చలు మూరి వెంకట్రావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు మండల కేంద్రమైన మెంటాడ తెలుగుదేశం పార్టీ నాయకులు రాయపల్లి రవిశంకర్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కండువాలు వేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ అరాచక పాలన అంతమొందించే రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఇంకెంతకాలము లేవని ఆమె అన్నారు ఈ ఎన్నికల తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకుంటుందని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని అన్నారు. మండలంలో ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరడమైనది. మెంటాడ మండలం కోడలిగా మీ ఆడపడుచు గా నన్ను ఆశీర్వదించి గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకుంటారని కోరుతున్నాను. మెంటాడ మండల అన్ని అన్ని విధాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపించే బాధ్యత నేను తీసుకుంటానని ఈ సభ ముఖ్యంగా తెలిపారు. ఈ సైకో జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలుగా అప్పుల పాలై వెనుకబడిన రాష్ట్రంగా తయారుచేసిన ఈ సైకో ముఖ్యమంత్రికి ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అని తెలిపారుఈ చేరికలో మాజీ సర్పంచ్ గొర్లె సన్యాసిరావు మాజీ సర్పంచ్ గొర్లె ఈశ్వరమ్మ వానిజ (పిట్టాడ) మాజీ సర్పంచ్ బంటుపల్లి సన్యాసిరావు పిట్టాడ మాజీ ఉప సర్పంచ్ కాపారపు అప్పలసూర్యనారాయణ పెదమేడపల్లి మాజీ యం.పి.టి.సి దొగ్గ నూకంనాయుడు సూర్యనా రాయణ పరదేశి సన్యాసిరావు ముకుంద నాయుడు సమక్షంలో 400 మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొర్లె మునలి నాయుడు గెద్ద అన్నవరం పెదమేడపల్లి ఎంపిటిసి రెడ్డి ఎర్రినాయుడు రెడ్డి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో విచ్చలవిడిగా గంజాయి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గంజాయి విచ్చలవిడిగా వ్యాప్తి చెందిందని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో ఎక్కువగా పెట్టుబడులు పెట్టిస్తే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆయన పాలనలో విచ్చలవిడిగా రాష్ట్రంలో గంజాయి వ్యాప్తి చెందిందని వైసీపీ ప్రభుత్వం మీద, పరిపాలన చేతకాని అసమర్ధ ముఖ్యమంత్రి అని జగన్మోహన్ రెడ్డిని విమర్శించారు ఎదా రాజా తథా ప్రజా అంటారు. ఆర్థిక ఉగ్రవాది జగన్మోహన్ రెడ్డి పాలకుడు అవడంతో రాష్ట్రంలోని వనరులన్నీ దోపిడీకి గురై పేదరికం మిగిలిందని అన్నారు. తెలుగుదేశం రాష్ట్రానికి కంపెనీలు తెస్తే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడని అన్నారు దేశంలో ఎక్కడ చూసినా గంజాయి యొక్క మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్మోహన్ రెడ్డి యొక్క అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. అధికార వైకాపా నేతల కనుసన్నలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతూ ఉంటే జగన్మోహన్ రెడ్డి పాలనలో విచ్చలవిడిగా గంజాయి స్మగ్లింగ్ వల్ల ఆ గంజాయి మత్తులో చేసుకుంటున్నారని అన్నారు ఇప్పటివరకు అధికార వైకాపా నాయకులు ఆ అక్రమ వ్యాపారం ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ విశాఖ టిడిపి పార్లమెంటరీ వేనమశాధికార సమితి కన్వీనర్ అర్జున్ రావు, రాష్ట్ర ఇన్చార్జి, రామయపాలెం గ్రామ సర్పంచ్ శ్రీలక్ష్మి డైరెక్టర్ విజయకుమార్ ముకుంద శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల ను పంపిణీ చేసిన వైసిపి ఇన్చార్జ డా.తలే రాజేష్

విశాలాంధ్ర-రాజాం : రాజాం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ తలే రాజేష్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మండలం పెనుబాక, గడ్డిముడిదాం గ్రామానికీ చెందిన అల్లు.సింహాద్రి,కళ్లేపల్లి.తిరుపతి రావు అనారోగ్యం గురై ఇటీవల శస్త్ర చికిత్స చేసుకోవడం, ఆర్థిక సాయం ముఖ్యమంత్రి సహాయ నీది కోసం దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధుల మంజూరు చేసిన చెక్కుల్లో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాం రూరల్ పార్టీ అధ్యక్షులు లావేటి.రాజ గోపాల్ నాయుడు జెడ్పీటీసీ బండి.నరసింహులు , ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు వాకముళ్ల. చిన్నం నాయుడు , వ్యవసాయ మండల చైర్మన్ కొనారి. అప్పారావు , వైస్ ఎంపిపి లు యాలాల. వెంకటేశ్ ,నక్క. వర్షిణి మోహన్, యూత్ పార్టీ అధ్యక్షులు గెద్దాపు. అప్పల నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్నెస్ సెంటర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు



విశాలాంధ్ర -పూసపాటి రేగ, మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బడుకొండ అప్పలనా యుడు ప్రారంభించారు. శనివారం రెల్లివలస గ్రామంలో కొత్తగా నిర్మించిన సచి వాలయ భవనం ను ఆయన ప్రారంభించారు అనంతరం చల్లవాని తోట , కుమిలి గ్రామాలలో కొత్తగా నిర్మించిన వెల్నెస్ సెంటర్లను ఆయన ప్రారంభించారు అనంతరం సిహెచ్ అగ్రహారంలో నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి నుండి స్మశాన వాటికకు వెళ్లడానికి నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ చంటి రాజు, వైస్ ఎంపీపీ అల్లాటి రమేష్, సిహెచ్ అగ్రహారం సర్పంచ్ శ్రీరాములు. మండల వైసీపీ నాయకుడు ఏమ్. శ్రీనివాసు. మహంతి జనార్ధన, కందివలస సర్పంచ్ దేశెట్టి గణేష్, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు మండల అధికారులు పాల్గొన్నారు.